RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18
సంచిక : 120
Vol : 18
Issue : 120

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, ఆదివారం 5 జూలై 2026
Warangal, Sunday 5 July 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

జేసీబీ కోరలకు చిక్కిన వనదేవత... ట్రాక్టర్ చక్రాల కింద నలిగిన ప్రకృతి తల్లి... ఎకరానికి ధర కట్టి అడవిని అమ్ముతుంటే, అరణ్యానికి కన్నీటి ధర ఎవరు చెల్లిస్తారు? పచ్చని చెట్లను నరికిన చేతులు, పచ్చ నోట్ల కట్టలను లెక్కిస్తున్నాయి. భూమి గుండెను చీల్చినవారు... చట్టాన్ని కూడా కొనేస్తున్నామనే అహంకారంలో ఉన్నారా...? కాపలా కాయాల్సిన కన్నులే కాసుల కాంతికి మూతపడితే... అడవిని రక్షించాల్సిన చేతులే అక్రమాలకు అండగా నిలిస్తే... ఈ అడవి తల్లికి న్యాయం ఎక్కడ దొరుకుతుంది? చెట్టు కూలిన శబ్దం... ఒక పక్షి గూడు కూలిన రోదన.... అడవి ఊపిరి ఆగిన నిశ్శబ్దం... ఒక తరం భవిష్యత్తు చెరిగిన సంకేతం... అధికారులు మేల్కొనకపోతే తీరని నష్టం తప్పదు...

పీపుల్స్‌డైరీ-భూపాలపల్లి

2వ పేజీలో..

## భూపాలపల్లి జిల్లాలో


# అడవినే అమ్మేసిన ఘనుడు!




### ఫారెస్ట్ ఆఫీసర్ నిర్వాకం!?




- ఎకరానికి రూ.60 వేల వరకు దండుకుని అక్రమార్కులకు అప్పగింత?
- ఓ ఫారెస్ట్ అధికారిపై స్థానికుల తీవ్ర ఆరోపణలు
- ట్రాక్టర్లు, జేసీబీలతో రాత్రివేళల్లో అడవి నరికివేత..!
- రూ.3 లక్షలకు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్న కబ్జాదారులు!
- వందల ఎకరాల అటవీ భూమి పోడుగా మారుతున్న వైనం!
- దూదేకులపల్లి అడవిపై అక్రమార్కుల పంజా
- సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్



# యాదాద్రికి కాంతిరేఖ... భద్రాద్రిపై నిర్లక్ష్యరేఖ...

యాదాద్రి నర్సన్నకి ఒక న్యాయం... రామన్నకి ఒక న్యాయమా?

- నరసన్న సర్కార్‌కు ఇచ్చిన వరాలు ఏంటి? రామన్న పెట్టిన ఆంక్షలు ఏంటి?
- భద్రాచలం ఆలయానికి పాలకమండలి వద్దా..?
- ఉమ్మడి రాష్ట్రంలో ముగిసిపోయిన బోర్డు గడువు
- ఇప్పటికీ పునరుద్ధరించక పోవడానికి గల కారణాలేమిటో..
- భద్రాచలం విషయంలో ఎందుకు ఉదాసీనత?
- ముగ్గురు మంత్రులు ఉన్నా ట్రస్టు బోర్డు విషయంపై పట్టించుకోరా?
- ఆలయ అభివృద్ధిపైనా దృష్టిపెట్టని సర్కార్...
- ఇప్పటికైనా పాలకమండలి ఏర్పాటు చేయాలనే డిమాండ్

2వ పేజీలో..

# భక్తి ముందు చిన్నబోయిన వయస్సు

- కాలినడకన తిరుమల కొండ ఎక్కిన 116 ఏండ్ల బామ్మ
- తెగ వైరల్ అవుతున్న వీడియో..



2లో

# పార్టీ పేరు మార్చండి..

- పార్టీ పేరు మార్చే ప్రసక్తే లేదు
- న్యాయ పోరాటానికి సిద్ధం : కవిత...
- కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి షాక్
- 15 రోజుల గడువు ఇచ్చిన ఈసీ
- గడువులోపు ప్రత్యామ్నయ పేరు సూచించండి
- లేకుంటే పార్టీని మూసేస్తామని హెచ్చరిక




2లో

# ఆ 23 మంది ఉగ్రవాదులే..

▪ పాకిస్తాన్ కు షాకిచ్చిన కేంద్రం ▪ జాబితా విడుదల

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : దేశ సార్వభౌమత్వానికి, అంతర్గత భద్రతకు ముప్పుగా పరిణమించిన ఉగ్రవాద మూకల ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో పలు విధ్వంసక చర్యలకు పాల్పడుతున్న 23 మందిని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ఉగ్రవాదులుగా ప్రకటించింది. యూఏపీఏ సెక్షన్ 35 కింద వీరిని అధికారికంగా ఉగ్రవాదుల జాబితాలో చేర్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ జాబితాలో చేరిన వారంతా జైషే మహ్మద్, లష్కరే తోయిబా, జమాత్-ఉద్-దవా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్ వంటి నిషేధిత సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు తేలింది. వీరంతా సరిహద్దుల అవతల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఉగ్రవాదులు ప్రధానంగా నిధుల సమీకరణ, కొత్తవారిని రిక్రూట్ చేయడం, వారికి ఆయుధ శిక్షణ ఇవ్వడం వంటి విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారు.

తాజా జాబితాలోని 23 మందిలో 17 మంది పాకిస్థాన్‌కు చెందిన పౌరులు కాగా, ఆరుగురు భారతీయ పౌరులు ఉన్నారు. (మిగతా 2లో...)



# ఆంధ్రాలో విషాదం

ఒకే ఇంట్లో ముగ్గురు మహిళల ఆత్మహత్య

2లో

# టెలిగ్రామ్‌కు కేంద్రం నోటీసులు



పైరేటెడ్ మూవీస్, ఓటీటీ కంటెంట్ తొలగించాల్సిందే..

2వ పేజీలో..



# అడవినే అమ్మేసిన ఘనుడు!?

- ఎకరానికి రూ.60 వేల వరకు దండుకుని అక్రమార్కులకు అప్పగింత..?
- ఓ ఫారెస్ట్ అధికారిపై స్థానికుల తీవ్ర ఆరోపణలు...
- ట్రాక్టర్లు, జేసీబీలతో రాత్రివేళల్లో అడవి నరికివేత..?
- రూ.3 లక్షలకు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్న కబ్జాదారులు!
- వందల ఎకరాల అటవీ భూమి పోడుగా మారుతున్న వైనం!
- దూదేకులపల్లి అడవిపై అక్రమార్కుల పంజా

**పీపుల్స్‌డైరీ-భూపాలపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం హరితహారం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించేందుకు కోట్లాది మొక్కలను నాటుతూ అటవీ సంపదను సంరక్షించాలని పిలుపునిస్తుండగా, మరోవైపు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని దూదేకులపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ భూములు పెద్దఎత్తున అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, వందల ఎకరాల అటవీ భూమిని అక్రమంగా నరికి పోడు భూములుగా మార్చే ప్రక్రియ గత కొన్ని నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

గ్రామస్థుల ఆరోపణల మేరకు, స్థానికంగా ఉన్న కొందరు ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో రాత్రి వేళల్లో అటవీ ప్రాంతాన్ని నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారని చెబుతున్నారు. గత మూడు నెలలుగా ఈ వ్యవహారం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఓ ఫారెస్ట్ అధికారి పాత్ర ఉందనే ఆరోపణలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. అడవిని నరికి పోడు చేసుకునేందుకు ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు వసూలు చేసి, ట్రాక్టర్ యజమానులకు పూర్తి రక్షణ కల్పిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఇదిలా ఉండగా, ఈ అక్రమ వ్యవహారంపై అవగాహన లేని కింది స్థాయి ఫారెస్ట్ బీట్ అధికారులు, సిబ్బంది ఇటీవల పోడు పనులను అడ్డుకునేందుకు వెళ్లగా వారిపై ట్రాక్టర్ యజమానులు, వారి అనుచరులు దాడికి పాల్పడ్డారనే సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో గాయపడిన సిబ్బంది ప్రస్తుతం భయాందోళనలకు గురవుతున్నట్లు తెలిసింది.

అక్రమాల పరంపర ఇక్కడితో ఆగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోడు చేసి చదును చేసిన అటవీ భూములను కొందరు ట్రాక్టర్ యజమానులు భూపాలపల్లి పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర సంపన్నులకు ఎకరానికి రూ.3 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించి కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం సాగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

అడవులను కాపాడాల్సిన శాఖలోనే అవినీతి, అక్రమాలకు ఆస్కారం కలుగుతోందన్న ప్రచారం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. మిగిలి ఉన్న అటవీ సంపద కూడా ప్రమాదంలో పడుతుందనే భయం వ్యక్తమవుతోంది.

ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు, విజిలెన్స్ శాఖ వెంటనే స్పందించి దూదేకులపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే సంబంధిత అధికారులు, ట్రాక్టర్ యజమానులు, ఇతర బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని అటవీ భూములను పరిరక్షించాలని దీక్షకుంట, దూదేకులపల్లి తదితర అటవీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# భక్తి ముందు చిన్నబోయిన వయస్సు

- కాలినడకన తిరుమల కొండ ఎక్కిన 116 ఏండ్ల బామ్మ
- తెగ వైరల్ అవుతున్న వీడియో..

**పీపుల్స్‌డైరీ-తిరుమల :** తిరుమల శ్రీవారిపై ఉన్న అచంచల భక్తితో 116 ఏళ్ల వయసులో ఓ బామ్మ కాలినడకన కొండ ఎక్కటం ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. ఏ మాత్రం అలసట లేకుండా 3,550 మెట్లు ఉన్న ఈ మార్గాన్ని ఎవరి సహాయం తీసుకోకుండా, చేతిలో కేవలం ఒక కర్రను ఆసరాగా పట్టుకుని, గోవిందా... గోవిందా... అంటూ స్వామివారి నామస్మరణ చేస్తూ ఒక్కో మెట్టు ఎక్కుతూ తిరుమల చేరుకున్నారు. ఇప్పుడు ఈ బామ్మ వీడియో వైరల్ అవుతోంది. కర్ణాటకలోని ఓ గ్రామానికి చెందిన లక్ష్మవ్వ శతాధిక వృద్ధురాలు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 116 ఏళ్ల వయస్సులో ఉన్నారు. ఈ బామ్మ ఆమె మనోబలం, దైవభక్తిని చూసి నెటిజన్లు అబ్బురపడుతున్నారు. "భక్తి ఉంటే వయసు అడ్డంకి కాదని ఈ బామ్మ నిరూపించారు", "ఆమె సంకల్పం యువతకు స్ఫూర్తిదాయకం" అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. ఇంత వయస్సు లోనూ శ్రీవారి పైన భక్తితో ఆమె తిరుమల అలిపిరి కాలినడక మార్గాన్ని ఎంచుకున్నారు. సుమారు 3,550 మెట్లు ఉన్న ఈ మార్గాన్ని గోవిందా.. గోవిందా.. అంటూ స్వామివారి నామస్మరణ చేస్తూ ఒక్కో మెట్టు ఎక్కుతూ తిరుమల చేరుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.

**సోషల్ మీడియాలో వైరల్ :** ఈ ఘటనను చూసిన పలువురు భక్తులు, ఇంత వృద్ధాప్యంలోనూ ఆమెకు లభించిన శారీరక, మానసిక శక్తి శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహమేనని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మరికొందరు మాత్రం ఆమె సంకల్పం, జీవనశైలి, మానసిక దృఢత్వమే కారణంగా భక్తులు చెబుతున్నారు. ఆమె పట్టుదల, ఆత్మవిశ్వాసం, భక్తి చూసిన సహయాత్రికులు ఆశ్చర్యపోయారు. ఈ ఘటనను చూసిన పలువురు భక్తులు, ఇంత వృద్ధాప్యంలోనూ ఆమెకు లభించిన శారీరక, మానసిక శక్తి శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహమేనని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఏది ఏమైనా, 116 ఏళ్ల వయస్సులో అలిపిరి మెట్ల మార్గంలో తిరుమల చేరిన భీమవ్వ ప్రయాణం ఇప్పుడు వేలాది మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియో ను చూసిన నెటిజెన్లు అభినందిస్తూ పోస్టింగ్స్ పెడుతున్నారు.

# యాదాద్రికి కాంతిరేఖ.. భద్రాద్రిపై నిర్లక్ష్యరేఖ...!

- యాదాద్రి నర్సన్నకి ఒక న్యాయం... భద్రాద్రి రామన్నకి ఒక న్యాయమా?
- భద్రాచలం ఆలయానికి పాలకమండలి వద్దా..?
- ఉమ్మడి రాష్ట్రంలో ముగిసిపోయిన బోర్డు గడువు...
- ఇప్పటికీ పునరుద్ధరించక పోవడానికి గల కారణాలేమిటో..

**భద్రాచలంచ జూలై 4(పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని చెప్పుకుంటున్న తెలంగాణ సర్కార్, భద్రాద్రి రామయ్య విషయంలో మాత్రం తీవ్ర ఉదాసీనత ప్రదర్శిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "యాదాద్రి నర్సన్నకో న్యాయం.. భద్రాద్రి రామన్నకో న్యాయమా?" అంటూ భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పాలక మండలిని చకచకా ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. శతాబ్దాల చరిత్ర కలిగిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని మాత్రం గాలికి వదిలేసిందని మండిపడుతున్నారు.

**14 ఏళ్లుగా ముగిసిన గడువు.. ఊసేలేని పాలకమండలి!**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012 నవంబర్ 25న నాటి భద్రాద్రి ట్రస్ట్ బోర్డు గడువు ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి దశాబ్దం దాటినా, నేటికీ కొత్త పాలక మండలి ఏర్పాటుకు మోక్షం లభించలేదు. గత ప్రభుత్వం భద్రాద్రి రామయ్యను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని, కేటాయింపులు కాగితాలకే పరిమితం చేసిందని అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనైనా రామయ్య కష్టాలు తీరుతాయని భక్తులు ఆశపడ్డారు. కానీ, ఇప్పటికీ ఆ ఫైల్ అంగుళం కూడా ముందుకు కదలకపోవడంపై సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతోంది.

**గెజిట్ ఇచ్చారు.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. కానీ కార్యాచరణ శూన్యం!**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. 2024 నవంబర్ 12న భద్రాద్రి పాలకమండలి ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ తర్వాత 2025 నవంబర్‌లో మళ్లీ దరఖాస్తులు ఆహ్వానిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, ప్రకటనలు ఇవ్వడంలో చూపిన ఉత్సాహం ఆచరణలో కనిపించలేదు. రెండుసార్లు నోటిఫికేషన్లు ఇచ్చి దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం అధికారుల, పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**ముగ్గురు మంత్రుల మధ్య 'సమన్వయ' లోపమా?**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు కీలక మంత్రులు ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న ఈ ముగ్గురు మంత్రులు, భద్రాద్రి ఆలయ పాలక మండలి విషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉన్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మంత్రుల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, చైర్మన్ మరియు బోర్డు సభ్యుల ఎంపికపై ఏకాభిప్రాయం కుదరకపోవడం వల్లే ఈ ప్రక్రియ నిలిచిపోయిందనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. ముగ్గురు మంత్రులు, స్వయంగా ముఖ్యమంత్రి పలుమార్లు భద్రాచలంలో పర్యటించి సమీక్షలు జరిపినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగానే మిగిలింది.

**పర్యవేక్షణ కరవై.. పనులు కుంటుపడి..**

ప్రస్తుతం అధికారులు, మంత్రుల పర్యవేక్షణలోనే ఆలయ అభివృద్ధి పనులు



సాగుతున్నాయని చెబుతున్నప్పటికీ, పూర్తి స్థాయి పాలక మండలి లేకపోవడంతో ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదు. ఆలయానికి సంబంధించిన వందల ఎకరాల భూముల రక్షణ, భక్తులకు కల్పించాల్సిన వసతులు, బడ్జెట్ కేటాయింపుల సద్వినియోగం వంటి కీలక నిర్ణయాలు తీసుకునే నాథుడే కరువయ్యారు.

**భక్తుల డిమాండ్:**

"నరసన్న ప్రభుత్వాలకు వరాలు ఇస్తుంటే.. రామన్న మాత్రం ఆంక్షల నడుమ నలిగిపోతున్నాడు. ఇప్పటికైనా రాజకీయ పైరవీలు, పంతాలు పక్కనబెట్టి, భద్రాద్రి రామయ్య భక్తుల ఆవేదనను ఆలకించాలి. తక్షణమే సమర్థవంతమైన పాలకమండలిని ఏర్పాటు చేసి దక్షిణ అయోధ్య వైభవాన్ని కాపాడాలి" అని భద్రాద్రి వాసులు, రామయ్య భక్తులు ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ఆ 23 మంది ఉగ్రవాదులే..

(మొదటి పేజీ తరువాయి)

వీరు పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ తో పాటు పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటూ భారత్‌పై కుట్రలు పన్నుతున్నారు. డ్రోన్‌ల ద్వారా సరిహద్దుల్లోకి ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చేరవేయడం, అలాగే జమ్ముకశ్మీర్‌లో భద్రతా దళాల కదలికలపై నిఘా ఉంచి దాడులకు ప్లాన్ చేయడం వంటి పనులు చేస్తున్నారు.

**ఆర్థిక వనరులపై దెబ్బ కొట్టే వ్యూహం**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో జాతీయ దర్యాప్తు సంస్థ (చీ×ూ) ఈ ముఠాల ఆర్థిక వనరులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం లభిస్తుంది. ఈ చట్టం కింద ఒక వ్యక్తిని ఉగ్రవాదిగా ప్రకటించడం ద్వారా ఆయా వ్యక్తులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయవచ్చు. వారి స్థిర, చరాస్తులను జప్తు చేయడంతో పాటు విదేశాల నుంచి వారికి అందే ఆర్థిక వనరులను పూర్తిగా అడ్డుకొనేందుకు వీలవుతుంది.

**పలు పాత దాడులతో ఉన్న సంబంధాలు**

ఈ 23 మందిలో పలువురు గతంలో దేశంలో జరిగిన దాడులతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. 2016 నవంబర్ 29న కశ్మీర్‌లోని నగ్రోటా ఆర్మీ క్యాంప్, 2022 ఏప్రిల్ 22న జమ్మూలోని సుంజ్వాన్ సమీపంలో భద్రతా బలగాలపై జరిగిన దాడుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఉగ్రవాదులంతా భారత్‌ను నిరంతరం అస్థిరపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నారు.

# పార్టీ పేరు మార్చండి..




- కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి షాక్
- 15 రోజుల గడువు ఇచ్చిన ఈసీ
- గడువులోపు ప్రత్యామ్నాయ పేరు సూచించండి
- లేకుంటే పార్టీని మూసేస్తామని హెచ్చరిక
- పార్టీ పేరు మార్చే ప్రసక్తే లేదు
- న్యాయ పోరాటానికి సిద్ధం : కవిత...

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త ప్రకంపనలు సృష్టిస్తూ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన కొత్త రాజకీయ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గట్టి షాక్ ఇచ్చింది. ఆమె ప్రతిపాదించిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అనే పేరును రిజిస్టర్ చేయడం కుదరదని స్పష్టం చేస్తూ ఈసీ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ పేరుపై ప్రజల నుంచి, వివిధ వర్గాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ఎలక్షన్ కమిషన్ తన లేఖలో పేర్కొంది. ఈ నేపథ్యంలో రాబోయే పదిహేను రోజుల వ్యవధిలో పార్టీకి సంబంధించి మూడు ప్రత్యామ్నాయ పేర్లను తమకు సమర్పించాలని కవితకు సూచించింది. ఒకవేళ నిర్ణీత గడువులోగా కొత్త పేర్లను ప్రతిపాదించకపోతే.. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం చేసుకున్న దరఖాస్తును పూర్తిగా మూసివేస్తామని ఈసీ స్పష్టం చేసింది.

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అనే పేరును ఎట్టిపరిస్థితుల్లోనూ కొనసాగించేందుకు వీల్లేదని స్పష్టం చేస్తూ ఈసీ పంపిన లేఖపై కల్వకుంట్ల కవిత ధీటుగా స్పందించారు. ఈసీ లేఖపై స్పందిస్తూ.. తమకు అధికారికంగా ఎన్నికల సంఘం నుంచి వచ్చిన రెండు ప్రధాన అభ్యంతరాలకు తాము ఇప్పటికే చట్టబద్ధంగా సమాధానాలు ఇచ్చామని ఆమె వెల్లడించారు. తాము చట్టపరిధిలోనే ఈ పేరును ఎంచుకున్నామని, కాబట్టి కొత్త పేర్లను ఇచ్చే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. ఈసీ ఆదేశాలను సవాల్ చేస్తూ అవసరమైతే ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేయడానికి తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని కవిత స్పష్టం చేశారు. ఈ పేరు వివాదంతో ప్రస్తుతం ఆమె కొత్త పార్టీ అధికారిక రిజిస్ట్రేషన్ ప్రక్రియకు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి.

భారత రాష్ట్ర సమితి (దీ=ూ) అధినేత కేసీఆర్ కుమార్తె కవిత తండ్రితో, బీఆర్ఎస్ పార్టీతో విభేదించి ఇటీవల కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించారు. గతంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన చారిత్రాత్మక తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును కేసీఆర్ జాతీయ రాజకీయాల కోసం బీఆర్ఎస్‌గా మార్చిన సంగతి తెలిసిందే. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లకు టీఆర్ఎస్ అనే మూడు అక్షరాల పేరుతో ఉన్న సుదీర్ఘ భావోద్వేగ బంధాన్ని తిరిగి సొంతం చేసుకోవాలనే పక్కా వ్యూహంతోనే కవిత ఈ పేరును ఎంచుకున్నారు.

# ఆంధ్రాలో విషాదం..

## ఒకే ఇంట్లో ముగ్గురు మహిళల ఆత్మహత్య

**పీపుల్స్‌డైరీ-గూడూరు (ఏపీ) :** ఏపీలోని కృష్ణా జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. గూడూరు మండలం అనంతయ్యపేటలోని ఒకే ఇంట్లో ముగ్గురు మహిళలు ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. మృతులను అనుముకొండ రజిని (60), ఆమె కుమార్తె తోట గౌరి(40), కోడలు మధు(35)గా పోలీసులు గుర్తించారు. ఒకే ఇంట్లో ముగ్గురు మహిళలు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు మహిళల మృతదేహాలకు పంచనామా నిర్వహించిన పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసమస్యల కారణంగానే వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని ప్రాథమికంగా భావిస్తున్నాయి. అయితే అసలు కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



**హనుమకొండ జూలై 4 (పీపుల్స్‌డైరీ) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్,జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి ఆర్. సంపూర్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ చైర్మన్ అస్నాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, బీసీ సంఘం నాయకులు శ్యామ్ యాదవ్, మండల నరసింహారాములు, బోనగిరి రాములు, ప్రకాష్, అన్న రాజు కంచు చంద్రమౌళి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టెలిగ్రామ్‌కు కేంద్రం నోటీసులు

**పైరేటెడ్ మూవీస్, ఓటీటీ కంటెంట్ తొలగించాల్సిందే..**

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** పైరేటెడ్ మూవీస్, ఓటీటీ కంటెంట్ సహా అనుమతి లేని ఆడియో, విజువల్ కంటెంట్‌ను తొలగించాలని సోషల్ మెసేజింగ్ యాప్ టెలిగ్రాంను కేంద్రం ఆదేశించింది. ఈ విషయంలో వెంటనే చర్యలు ప్రారంభించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శనివారం నోటీసులు ఇచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తూ, ఇలాంటి కంటెంట్ ప్రచారం చేస్తున్న అంశంపై 15 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని సూచిస్తూ టెలిగ్రాంకు కేంద్రం నోటీసులు జారీ చేసింది.

ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుపుతూ 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్)' ఇవ్వాలని ఆదేశించింది. పైరేటెడ్ మూవీస్, ఓటీటీ కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఛానెల్స్‌పై నిషేధం విధించాలని సూచించింది. అలాగే, అలాంటి కంటెంట్‌ను, చానెల్స్‌ను గుర్తించేందుకు, రిపోర్ట్ చేసేందుకు తగిన వ్యవస్థ ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించింది. సినీ ఇండస్ట్రీ సంక్షేమంతోపాటు ప్రసారకర్తలు, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ హక్కులు కాపాడేందుకు, క్రియేటర్లకు దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనాల్ని రక్షించేందుకు కేంద్రం ఈ నోటీసులు జారీ చేసింది. టెలిగ్రాం ప్లాట్‌ఫాంపై షేర్ అయ్యే అక్రమ, కాపీరైట్ కంటెంట్‌ను తొలగించే వ్యవస్థన పటిష్టం చేయాలని కేంద్రం తన నోటీసుల్లో పేర్కొంది. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే ఉల్లంఘనదారులు, ఛానెల్స్, గ్రూప్స్, బాట్స్, యూజర్ అకౌంట్స్, అడ్మినిస్ట్రేటర్స్, ఇతర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

నిర్మాతలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్, చట్టబద్ధం సంస్థలు టెలిగ్రాంలో కాపీరైట్ అంశాలపై చర్చించేందుకు, ఫిర్యాదు చేసేందుకు తగిన గ్రీవెన్స్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. కాపీరైట్ కంటెంట్ ప్రసారం చేసే అంశంలో మెసేజింగ్ ప్లాట్‌ఫాంలకు జవాబుదారీ తనం ఉండాలని, గతంలో ఇలా నిబంధనలు ఉల్లంఘించిన 3,000కు పైగా టెలిగ్రాం ఛానెళ్లను తొలగించినట్లు కేంద్రం తెలిపింది. కొంతకాలంగా టెలిగ్రాంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. లీకైన పేపర్లు సహా పైరేటెడ్ కంటెంట్ ఎక్కువగా టెలిగ్రాం ద్వారానే షేర్ అవుతున్నట్లు గుర్తించింది. దీంతో నోటీసులు జారీ చేస్తోంది.

# జమేదార్ బంజర శివారులో పేకాట గుట్టురట్టు

- పామాయిల్ తోటలో పోలీసుల ఆకస్మిక దాడి
- ముగ్గురు అరెస్ట్, రెండు బైక్‌లు, రూ.4,300 నగదు స్వాధీనం

**దమ్మపేట జూలై 4 (పీపుల్స్ డైరీ) :** దమ్మపేట మండల పరిధిలోని జమేదార్ బంజర గ్రామ శివారులో పామాయిల్ తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. శనివారం సాయంత్రం సుమారు 5:20 గంటలకు ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన కొందరు నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనాస్థలంలో ముగ్గురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.4,300 నగదు, రెండు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై జూద నిరోధక చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గ్రామాలు మరియు శివారు ప్రాంతాల్లో పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలి

**సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ డిమాండ్**

**హన్మకొండ, జూలై 4 (పీపుల్స్‌డైరీ) :** నగరంలోని నాల, డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ డిమాండ్ చేశారు. శనివారం 30 డివిజన్ పరిధిలోని బస్టాండ్ వద్ద నున్న నాలాను సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ.. వర్షపు నీటితో రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. వర్షం తో డ్రెయినేజీ నిండితే జవహర్లాల్ నెహ్రూ స్టేడియం మరియు ఇండోర్ స్టేడియం వద్ద రోడ్డు పై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. కొద్దిపాటి వర్షం కురవగానే రోడ్ల మీదికి నీరు వస్తుందన్నారు. మున్సిపాలిటీ కాంప్లెక్స్ , హోటల్స్, ఆస్పత్రులు, బస్టాండ్ ప్రాంతం లో ఉన్న బార్స్ వాడుతున్న వాటర్ నంత ఈ డ్రైనేజీలోకి వస్తుందన్నారు. ఈ డ్రెయినేజీ ఇరుకుగా ఉండడం, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో నిండి ఉండడం వలన డ్రైనేజ్ నీరూ రోడ్డుపై కి వస్తుందన్నారు .హనుమకొండ ప్రాంతంలో అనేక మెయిన్ కూడలిలో ఎన్ని డ్రైనేజీలని నిర్మాణం చేపట్టిన శాస్త్రీయమైన పనులు జరగకపోవడం, ఇంజనీరింగ్ లోపం వలన పూర్తి స్థాయిలో వర్షపు నీటిని బయటికి పంపించే ప్రయత్నం లో నగరపాలక సంస్థ వైఫల్యం చెందుతుందన్నారు. పాలకవర్గాలు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. వెంటనే మెయిన్ డ్రైనేజీలని శుభ్రం చేయాలన్నారు. నాళాల పైనున్న నిర్మాణాలని తీసివేయాలన్నారు. కార్యక్రమంలో 30వడివిజన్ నాయకులు హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్ , పార్టీ నాయకులు కొమరయ్య, హుస్సేన్, వెంకట్ ,రాజమౌళి , తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

## పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి





**పీపుల్స్‌డైరీ-నడికూడ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్‌టియు హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి అన్నారు. పిఆర్‌టియుటిఎస్ 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమం నడికుడ మండలంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంటాత్మకూర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పలీత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సి, డిఏ బకాయిలు, హెల్త్ కార్డ్స్ కు సంబంధించిన పూర్తి సమాచారము, సిపిఎస్ రద్దు, ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు సంబంధించిన టెట్‌పై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను అతి త్వరలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,పిఆర్టియు రాష్ట్ర శాఖ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ప్రభుత్వంచే మాట్లాడి తీర్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల కౌకొండ,నడికూడ రాయపర్తి, వరికోల్, పులిగిల్ల చర్లపల్లిలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోడెమ్ రాజేందర్ బాబు, జిల్లా బాధ్యులు చింతల విశ్వేశ్వర్ లు పాల్గొన్నారు.

# బాసర జోన్ 2 డి. ఐ. జి పరిధిలోని అధికారులతో సమీక్షా సమావేశం

- నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలి
- నిఘా వ్యవస్థ ను పటిష్ట పర్చాలి
- విజిబుల్ పోలీసింగ్ తప్పనిసరి
- సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిర్విరామం కృషి చేయాలి



**నిజామాబాద్,జూలై,04 (పీపుల్స్ డైరీ) :** నిజామాబాద్ జిల్లాలో బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాదు , నిర్మల్ , ఆదిలాబాద్ , జగిత్యాల జిల్లా స్థాయి అధికారులతో డి.ఐ.జి జోన్ 2 బాసర ఆర్. భాస్కరన్, ఐ. పి. ఎస్. నిజామాబాదు పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ యందు " సమీక్షా సమావేశం" నిర్వహించారు.ముందుగా పోలీస్ గెస్ట్ హౌస్ యందు డీఐజీ జోన్ 2 బాసర శ్రీ భాస్కరన్, ఐపీఎస్. కి నిజామాబాద్ , నిర్మల్ , అదిలాబాద్ , జగిత్యాల జిల్లా అధికారులు పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించడం జరిగింది.అనంతరం డీఐజీ గారు రేంజ్ పరిధిలోని జిల్లా పోలీసు అధికారులతో తొలి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలోని జిల్లాల శాంతిభద్రతల పరి స్థితి , నేర నియంత్రణ , ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు , పెండింగ్ కేసుల దర్యాప్తు , మహిళలు, చిన్నారుల భద్రత , సైబర్ నేరాల నియంత్రణ , ట్రాఫిక్ నిర్వహణ , మాదక ద్రవ్యాల నిర్మూలన , కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సమావేశంలో జిల్లా వారీగా నమోదవుతున్న నేరాల తీరు , వాటి విచారణలో సాధించిన పురోగతి , నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు , వారెంట్ల అమలు , రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ , శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి , పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని , మహిళలు , చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా , విక్రయాలు , వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని డీఐజీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు , సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులు , యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ జిల్లాలకు సంబంధించిన పనితీరు , నేర నియంత్రణ చర్యలు , ఎదురవుతున్న సమస్యలు చేపట్టాల్సిన కార్యాచరణపై డీఐజీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్., నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల, ఐపీఎస్., ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్, ఐపీఎస్., జగిత్యాల్ జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపిఎస్. అదనపు ఎస్పీలు , ఏసీపీలు , సిఐలు , రిజర్వ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చక్రవర్తి ఆధ్వర్యంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం



**ఏటూరు నాగారం జూలై 4 (పీపుల్స్ డైరీ) :** ఏటూరునాగారం మండల్ కేంద్రం లో మండల అధ్యక్షులు వినుకొ ళ్ళు చక్రవర్తి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశం కావడం జరిగింది.ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ హాజరై మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రంలో దొడ్ల, కొండాయి బ్రిడ్జి పనులు నత్తనడక గా సాగుతున్నాయి. గతంలో కొండాయికి వరద వచ్చినప్పుడు అన్యాయంగా ఏడుగురు మరణించారు. అప్పుడు కన్నీటి దారలు కార్చిన మంత్రి సీతక్క మరి ఇప్పటివరకు ఎందుకు పనులు పూర్తి చేయలేదని, మరో 10 మంది మరణించాలా..? రామన్న గూడెం కరకట్ట నిర్మాణం ఇంతవరకు చేయలేదు. గత కొన్ని రోజుల కిందట తాత్కాలిక ఇసుక బస్తాలు వేసి చేతులు దులిపిన వైనం, ఎలిశెట్టి పెల్లి బ్రిడ్జి నిర్మాణంవల్ల గ్రామస్తుల బాధల గురించి మీరు రెండుసార్లు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను అధికారంలో లేను టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్పందించలేదు అని మీరు మాట్లాడిన మాటలు.మళ్లీ మీరు అధికారంలోకి వచ్చాక మంత్రి అయ్యాక ఆ బ్రిడ్జి ఇంకా పూర్తి కాకపోవడం విడ్డూరం. పడవలేసి కొబ్బరికాయలు కొడితే ప్రజల సమస్యలు తీరవు .ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కుర్ర సుమలత, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, మహిళ జిల్లా నాయకురాలు పలకగంగ, మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎర్రల్ల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు, మాజీ మండల అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్, మహిళా మండల సీనియర్ నాయకురాలు ఆత్కూరి ప్రేమలత, మండల సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రావణ్, మండల యూత్ నాయకుడు కొండ గొర్ల రాంబాబు, మహిళ మండల నాయకురాలు మలకం స్వరూప, గోరింట వినోద, మండల నాయకురాలు వినుకొల్లు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ.

**భూపాలపల్లి జూలై 04 పీపుల్స్ డైరీ :** నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో భూపాలపల్లి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన డ్రోన్ టెక్నీషియన్ కోర్సు ముగింపు మరియు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం సింగరేణి జిఎం కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, సింగరేణి తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సాధారణంగా హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి ఈ డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ పొందాలంటే 50 వేల వరకు ఖర్చవుతుందని, అలాంటి ఖరీదైన కోర్సును మన భూపాలపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు ఇక్కడే ఉచితంగా అందించడం గర్వకారణమన్నారు. సింగరేణి మరియు టాస్క్ ద్వారా ప్రభుత్వం తరపున స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రారంభించి, మొదటి విడతగా 24 మంది నిరుద్యోగ యువతకు డ్రోన్ టెక్నాలజీలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందించినట్లు తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయి, గుట్కా వంటి చెడు మార్గాల వైపు మళ్లకుండా, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా శిక్షణ పొంది సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా సుమారు 10 వేల మంది నిరుద్యోగులు హాజరుకాగా, అందులో 2,700 మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. త్వరలోనే మరిన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో మరోసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని వెల్లడించారు.

ప్రస్తుత ఆధునిక వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం ఎంతో పెరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు నాబార్డ్ ద్వారా సబ్సిడీపై రైతులకు, ఐకేపీ, డ్వాక్రా మహిళా సంఘాలకు ఈ డ్రోన్‌లను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు సబ్సిడీ డ్రోన్ల ఎంపికలో ప్రాధాన్యత ఇస్తూ, వారు రైతులకు మందుల పిచికారీ వంటి పనుల్లో సహాయపడుతూ ఉపాధి పొందేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కేంద్రాల్లో లభించే 38 రకాల విభిన్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు కేవలం రెండు కోర్సులకు మాత్రమే ఆసక్తి చూపుతున్నారని, మిగిలిన కోర్సులపై విస్తృతంగా ప్రచారం చేసి నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని కోరారు.




## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ

ఆధునిక సాంకేతికతతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు అత్యాధునిక సాంకేతిక రంగాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని తెలిపారు. సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో నిరుద్యోగ యువతీ, యువకులకు నిర్వహించిన 2 వారాల ప్రత్యేక డ్రోన్ టెక్నీషియన్ కోర్సు నిర్వహించడం పట్ల అభినందించారు. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీ అనేది ఎంతో వేగంగా విస్తరిస్తున్న అధునాతన రంగమని పేర్కొన్నారు. గత ఏడాది నాబార్డ్ సంస్థ ద్వారా భూపాలపల్లి జిల్లాలో అర్హులైన యువతకు డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడానికి ఒక సమగ్ర కార్యాచరణ నివేదిక సిద్ధం చేసినట్లు తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యం జరిగిందని యువతకు ఈ అవకాశాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో సింగరేణి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ఈ ప్రత్యేక డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, యువతకు రెండు వారాల పాటు నాణ్యమైన శిక్షణ మరియు గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందజేయడానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా లభించిన సర్టిఫికెట్లతో యువత సొంతంగా డ్రోన్ ఆధారిత సేవల రంగంలో ఉపాధిని ప్రారంభించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో డ్రోన్ల వినియోగం పెరగనుండటంతో ఈ శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉంటుందన్నారు.అనంతరం యువతకు శిక్షణ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రా కొమురయ్య , వైస్ చైర్‌పర్సన్ అంబాల శ్రీనివాస్, జిల్లా, నాబార్డు అధికారులు, సింగరేణి అధికారులు శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

**భూపాలపల్లి జూలై 04 పీపుల్స్ డైరీ :** వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం. షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లాధికారులతో ప్రాధాన్యత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని సమావేశానికి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ప్రాధాన్యతను తెలిపి, ముందస్తుగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ సమావేశానికి రాని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి గైర్హాజరు అయిన సదరు అధికారులకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, సమీక్షా సమావేశాల పట్ల అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.



# రేగొండలో యువకుడు దారుణ హత్య

## పాస్ట్ ఫుడ్ నిర్వహిస్తున్న యువకుడు మర్డర్..వివాహేతర సంబంధం కారణమ?



**రేగొండ జూలై 04 పీపుల్స్ డైరీ :** రేగొండ : ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన కథనం మేరకు వివరాలలో ఉన్నాయి. మండలంలోని రంగయ్య పల్లి గ్రామానికి చెందిన జట్టి శ్రావణ్ (35) అనే యువకుడు మండల కేంద్రంలోనీ వైన్స్ షాప్ ఎదుట ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 10 గంటలకు షాప్ ముసి ఇంటికి వెళ్తుండగా హత్యకు గురయ్యాడు యువకుడి హత్యకు వివాహేతర సంబంధం కారణమా లేదా మరేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. హత్య చేసిన యువకుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది .మృతుడు శ్రవణ్ కు భార్య మౌనిక ,ఒక కూతురు ,కుమారుడు ఉన్నారు..

# ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా వాసం శ్రీకాంత్



**ఆళ్ళపల్లి జులై 4(పీపుల్స్ డైరీ) :** ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వాసం శ్రీకాంత్ ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం యువతను మహిళలను పార్టీ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం ప్రభుత్వ ప్రజ వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం తన ప్రధాన లక్ష్యలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసినందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు వాసం శ్రీకాంత్ నీ నియామకాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు వాసం శ్రీకాంత్ నాయకత్వంలో ఆళ్ళపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు తనపై నమ్మకంతో బాధ్యతా అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి వాసం శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు ,

# ఉచిత పోలీస్ రిక్రూట్మెంట్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి

## యువతకు బంగారు అవకాశం - ఎస్పీ రామనాథ్ కేకన్



**ఏటూరు నాగారం జూలై 4 (పీపుల్స్ డైరీ)** :రాష్ట్ర ప్రభుత్వం 7 వేల పోలీసు ఉద్యోగాల నియామకం చేపట్టడంతో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ నియామకం కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన అధ్యాపకులు, ఫిజికల్ ట్రైనర్లతో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందని, కోచింగ్‌లో ఉచిత వసతి, తరగతి బోధన, శారీరక శిక్షణ ఇస్తామని తెలిపారు. యువత ఈ బంగారు అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి గల అభ్యర్థులు తమ సమీప పోలీస్ స్టేషన్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

# పీపుల్స్ డైరీ కథనానికి స్పందించిన కీసర సర్కిల్ మున్సిపల్ అధికారులు

## మ్యాన్‌హోల్స్ సమస్యపై చర్యలకు శ్రీకారం



**మేడ్చల్ కీసర, జూలై 4 (పీపుల్స్ డైరీ) :** కీసర డివిజన్-1 పరిధిలో తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్ వల్ల ప్రజలకు ఎదురవుతున్న ప్రమాదాలపై పీపుల్స్ డైరీలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.కీసర సర్కిల్-1 కార్యాలయంలో సామాజిక సేవా కార్యకర్తలు సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన అధికారులు, ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్స్‌ను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు దెబ్బతిన్న మ్యాన్‌హోల్ కవర్లను మరమ్మతు చేయడం, అవసరమైన చోట కొత్త కవర్లను ఏర్పాటు చేయడం, అలాగే డివిజన్-1 పరిధిలోని అన్ని గ్రామాల్లో మ్యాన్‌హోల్స్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేసి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సామాజిక సేవా కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



**ఆర్మూర్, జూలై,04 (పీపుల్స్ డైరీ) :** పి డి ఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఏఐపీఎస్యు, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఉన్న సివిఆర్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిపిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం నరేందర్, ఏఐపీఎస్యు ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్రంలో 27, వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలని ఆలోచన మానుకోవాలని, విద్యాశాఖ మంత్రిని కేటాయిం చాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించాలని, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర ఇస్కన్, మన్న సంస్థకు కాకుండా మహిళ సంఘాలకు అప్పగి ంచాలని కోరారు.ప్రైవేట్ కార్పొరేట విద్య వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ,డిఈఓ మరియు కలెక్ట్ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని ,ఇంటర్ కాలేజ్ లకు మధ్యాహ్నం భోజనం పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని,అద్దె భవనాల లో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్లో గురుకులాలకు సొంతవానాలు నిర్మిం చాలని ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి అధునాతన భవనాలను నిర్మించాలని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపాలని, ఉచిత బస్పాసులు ఇవ్వాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్సు కాస్మోటిక్ ఛార్జీలు పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని,ప్రతి పాఠశాలకు కరెంటు, ఇంటర్నెట్, త్రాగునీరు, వంట షెడ్లు ,మరుగుదొడ్లు సౌకర్యాన్ని కల్పించాలని, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధక డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని,ఐసీసీ కమిటీలు నియమించాలని, విద్య హక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని, కాంగ్రెస్ విద్యా రంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఐదు లక్షల విద్య భరోసా కార్డులు ఉచిత ల్యాప్టాప్ లో అందించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు యూనిఫామ్ నోట్ బుక్స్ విక్రయ కేంద్రాలను మూసివేయాలని చీజూ2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు డి. నిఖిల్ , ఏఐపీఎస్సీ నాయకులు సూర్య పాల్ , ఎస్ఎఫ్ఐ శ్రావణ్ , ఏఐఎస్ఎఫ్ కిషోర్ , నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్ జూలై 04 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం పోరాడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు గౌర్ల మధు కురుమ, కాంగ్రెస్ పార్టీ 297 డివిజన్ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు (చాపరాజు), 298 డివిజన్ అధ్యక్షుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మారెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బత్తుల శివ కుమార్ యాదవ్,కౌడే మహేష్ కురుమ,వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,బత్తుల మధుకర్ యాదవ్,నారెడ్డి రవీందర్ రెడ్డి,మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),సీనియర్ నాయకులు గోమారం బాల్ రెడ్డి,తొంట యాదయ్య, బొక్క రఘుపతి రెడ్డి,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, ఉదండపురం సత్యనారా యణ, పెగుడ శ్యాంరావ్,సద్ది ప్రకాష్ రెడ్డి, పానుగంటి మహేష్ కుమార్,ఆటో విజయ్,పత్తి శంకర్,తొంట సుధాకర్,పత్తి ఆంజనేయులు,శ్రీరాం రెడ్డి,గణేష్,వేముల రంజిత్ రెడ్డి,కురుమ సంఘం నాయకులు మైల జీతయ్య కురుమ,గోపు నాగరాజు కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.


# కిష్టాపూర్ అర్చన కాలనీలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం



**మేడ్చల్ జూలై 04(పీపుల్స్ డైరీ):-** సైబరాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ పూడూర్ డివిజన్ కిష్టాపూర్ అర్చన కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భక్తిశ్రద్ధలతో చండీ హోమంను నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం రెండవ రోజు భాగంగా చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ సంజయ శర్మ వైదిక బృందంతో శనివారం ఉదయం 8 గంటల నుండి కర్మణః పుణ్యాహ వాచనం ప్రతిష్ట విగ్రహ ఏకాశితి కలశ స్నపనం చండీ హోమము, భారీ ఎత్తున మహిళలు పాల్గొని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి దాన్యాదివాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 4 నుండి స్థాపిత దేవత హోమాలు ప్రతిష్ట దేవత మూలమంత్ర హోమాలు అనంతరం ఫలాదివాసం, పుష్పాదివాసం, శయ్యాధివాసం హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. నేటి ఉదయాత్ పూర్వము బ్రాహ్మి ముహూర్తం 3:30గంటల నుండి కర్మణః పుణ్యాహ వాచనం, గర్తన్యాసం, బీజన్యాసం, ధాతు న్యాసం, 4:50 గంటలకు యంత్ర స్థాపన నల్లపోచమ్మ పరివార, విగ్రహాల ప్రతిష్ట ప్రాణప్రతిష్ట దృక్ బలి, దిక్ బలి, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన సంప్రోక్షణ, శాంతి కళ్యాణం మ హానైవేద్యం హారతి మంత్రపుష్పం ఆశీర్వచనం పండిత సన్మానం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద సంతర్పణ నిర్వహిం చబడు తుంది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తొంట యాదయ్య, బి జే పి సీనియర్ నాయకులు రాంచంద్రా రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో ఫీజులు పుస్తకాలు, యూనిఫాంలు కూడా పాఠశాల నుంచే కొనాలంటూ నిబంధనలు

### తల్లిదండ్రుల ఆందోళన







**మేడ్చల్, జూలై 04 (పీపుల్స్ డైరీ):** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఎడిఫై పాఠశాలపై పలువురు తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం, నోట్‌బుక్స్, యూనిఫాంలు, షూస్, సాక్స్, స్కూల్ బ్యాగులు తదితర వస్తువులన్నీ పాఠశాల నుంచే కొనుగోలు చేయాలని నిబంధనలు విధిస్తోందని ఆరోపిస్తున్నారు. తల్లిదండ్రుల వాదన ప్రకారం, అడ్మిషన్ తీసుకున్న వెంటనే పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర సామగ్రి పాఠశాల నుంచే తీసుకోవాలని తప్పనిసరి చేస్తున్నారని, దీంతో కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు, యూనిఫాంలు విక్రయించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఎడిఫై పాఠశాల యా జమాన్యం వాటిని పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్తువులను పాఠశాల ద్వారా ఎక్కువ ధరలకు కొనాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారి శంకర్‌ను వివరణ కోరగా, పాఠశాలకు నోటీసులు జారీ చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్న ఇటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పాఠశాల అనుమతులు రద్దు చేయాలని పలువురు తల్లిదండ్రులు, ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు పేరుతో ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు, బలవంతపు కొనుగోళ్లు కొనసాగిస్తే మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉన్న కోర్టును బయట ప్రాంతానికి తరలించవద్దు




**హుస్నాబాద్, జులై 04, ( పీపుల్స్ డైరీ ):** హుస్నాబాద్ పట్టణం లో ప్రజలకు అందుబాటులో ఉన్న కోర్టు ను. మండలం లో ఉన్న జిల్లెల గడ్డ గ్రామ పరిధి లోకి తరలించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రజలకు అందుబాటు లో ఉన్న కోర్టును అక్కడనే కొనసాగించాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వన్ని కోరుతున్నాం దాదాపు 22 సంవత్సరాల క్రితం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పట్టణం లో కోర్టు భనాన్ని నిర్మాణం చేసినారు అప్పటి కాలం లో నూతన కోర్టు భవనం నిర్మాణం చేసిప్పుడే పట్టణానికి దాదాపు ఒక కిలోమీటర్ దూరం ఉండేది కోర్టుకు వచ్చే ప్రజలు ఒక కిలోమీటర్ల దూరనికే కోర్టు దగ్గర రావడానికే కష్టాలు పడ్డారు ఇప్పుడు ఇప్పుడే ప్రజలు రావడానికి రవాణా సదుపాయం పెరిగింది మళ్ళీ ఇప్పుడు కొత్త కోర్టుల నిర్మాణల పేరిట హుస్నాబాద్ పట్టణానికి దాదాపు ఆరు కీలో మీటర్ల పరిధిలో ఉన్న జిల్లెలగడ్డ గ్రామా పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి లో నూతన కోర్టు భవనం నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. పట్టణం లో ఉన్న కోర్టును తరలిస్తే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది అందుకోసమే పాతకాలం నుంచి ఉన్న కోర్టును అక్కడనే కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము నూతన కోర్టులు వస్తే ఇప్పుడు ఉన్న కోర్టు పరిధి లో ఉన్న ఒక ఎకరా ముప్పైది గుంటల భూమి ఉన్నది అక్కడనే నూతన కోర్టు భావనలు నిర్మాణం చేయాలని కోరుతున్నాం. పాత కాలం నుశీడి జిల్లాలో ఉన్న కోర్టు భవనలు అక్కడనే కొనసాగుతున్నాయి ఏమైన కొత్త కోర్టులు మంజూరు అయితే అక్కడ పరిధిలోనే నూతన భవనలు చేపట్టి వేరే ప్రాంతానికి తరలించకుండా చూసినారు ఎక్కడ కుడా వేరే ప్రాంతానికి కోర్టు వెళ్లకుండా చూడాలని ప్రభుత్వన్ని కోరుతున్నాం. హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరువ తీసుకోని పట్టణం లో ఉన్న కోర్టును తరలి వెళ్లకుండా చూడాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంపెల్లి పర్శరాములు,యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, భూక్యా తిరుపతి,నాయకులు మాటూరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం



హైద్రాబాద్,నిజామాబాద్,ఆర్మూర్,జూలై,04(పీపుల్స్ డైరీ) స్వర్గీయ రోశయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పాల్గొని రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ... ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, నిజాయితీకి స్వర్గీయ రోశయ్య ఆదర్శప్రాయమైన నాయకుడని అన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, వివిధ శాఖల్లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా సేవలందించిన ఘనత రోశయ్య దేనని కొనియాడారు. రాజకీయాలకు విలువలు తీసుకొచ్చిన నాయకుడిగా, పరిపాలనలో తనదైన ముద్ర వేసిన మహనీయుడిగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోాజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డంవివేక్, నాయకులు కె.వి.పి. రామచందర్ రావు,ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఎమ్మెల్యే దానం నాగేందర్, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత , కోలేటి దామోదర్, తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హత్యకు గురైన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయండి

### పోలీస్ స్టేషన్ ముట్టడించిన మృతుని కుటుంబ సభ్యులు..



**రేగొండ జూలై 04 పీపుల్స్ డైరీ :** రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి రంగయ్య పల్లి గ్రామానికి చెందిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకుడు జెట్టి శ్రవణ్ హత్యకు గురయ్యాడు.. కాగా హత్యకు గురైన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలంటూ హత్యకు గురైన శ్రవణ్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై కూర్చొని ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ధర్నా రాస్తారోకోతో కాసేపు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది రేగొండ సీఐ కరుణాకర్ రెడ్డి, చిట్యాల సిఐ మల్లేష్ యాదవు, రంగ ప్రవేశం చేసి ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులకు మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలపడంతో ధర్నా విరమించారు. హత్య చేసిన వ్యక్తి పోలీసు అదుపులో ఉన్నట్టుగా సమాచారం.. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి సంపత్ రావు వెల్లడించారు..

# కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్..

### మూగజీవాల ప్రాణాలు బలి...



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 4 :** హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని 11వ వార్డు ఆఫీస్ రోడ్డు పాత గ్రంథాలయం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షం కారణంగా షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి, కాలనీకి చెందిన రాజమల్లు, ప్రశాంత్‌లకు చెందిన రెండు గేదెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని బాధితులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని అన్ని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# కొణిజేటి రోశయ్య జయంతి వేడుక

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ...



**జమ్మికుంట. జూలై 4 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో శ్రీ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, కర్ణాటక మరియు తమిళనాడు మాజీ గవర్నర్, మృదుస్వభావి,16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు శ్రీ కొణిజేటి రోశయ్య జయంతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలుపుతూ ప్రస్తుత యువత వారి ఆశయాల్లో ముందుకుసాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి రాజిరెడ్డి,గౌరవ కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు



**శంకరపట్నం జులై : 04 :** పీపుల్స్ డైరీ: మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం జూలై 6 న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల అధికారులు తెలిపారు. ఏడో తరగతిలో 15, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 15 ఖాళీ సీట్లు భర్తీ చేయనున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థినులు జూలై 6 ఉదయం 9 గంటల నుంచి అవసరమైన ధ్రువపత్రాలతో నేరుగా పాఠశాలలో హాజరై ప్రవేశాలు పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మృతిని కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం

**అందచేసిన మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య**



**వీణవంక జులై 04( పీపుల్స్ డైరీ) :** మండలం లోని రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి చంద్రయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి మృతిని ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి మృతిని మనుమడిని వివరాలు అడిగి తెలుసు కున్నారు అలాగే మృతిని దహన సంస్కారల ఖర్చుల కింద మృతిని మనుమడికి 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబాల మధునయ్య బొంగోని ఎల్లయ్య పోతుల సురేష్ అంబాల రాజేష్, రాజయ్య పలువురు గ్రామస్తులు పాలుగోన్నారు

## తాడికల్ పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా కీసర సంపత్ బాధ్యతల స్వీకారం



శంకరపట్నం మండలం తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)కు తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేసిన చైర్‌పర్సన్‌గా కీసర సంపత్, వైస్ చైర్‌పర్సన్‌గా జనగాం రాజయ్య గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు కీసర సంపత్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ, పారదర్శకంగా సేవలందిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు.

## ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 4 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బెజ్జంకి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జజుజ-1, వీజుజ-1 కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి జూలై 6, 2026న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరలక్ష్మి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు జూలై 6న ఉదయం 9 గంటలకు సిద్దిపేట జిల్లా ములుగులోని TGSWRS JC (COE) బాలికల కళాశాలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని ఆమె సూచించారు. ఖాళీ సీట్లను మెరిట్ ఆధారంగా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

## కేజ్ వీల్స్‌తో రోడ్ల ధ్వంసం

**ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి-సర్పంచ్ పోలు స్వరూప-ప్రవీణ్ కుమార్**



**సైదాపూర్ జులై 4 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన మట్టి, తారు రోడ్లపై ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ (ఇనుప చక్రాలు) అమర్చి నడపడం వల్ల రోడ్లు తీవ్రంగా ధ్వంసమవుతున్నాయని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వాయిపేట్ గ్రామ సర్పంచ్ పోలు స్వరూప-ప్రవీణ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసలకోర్చి వేసిన రోడ్లను కొందరు ట్రాక్టర్ యజమానులు బాధ్యతారాహిత్యంగా కేజ్ వీల్స్ తో ధ్వంసం చేయడం సరికాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను పాడుచేస్తున్న ట్రాక్టర్ల యజమానులను గుర్తించాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, రోడ్ల ధ్వంసానికి కారణమైన వారిపై జరిమానాలు విధించడంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఖరీదైన చదువులు..కరువైన నాలెడ్జ్ -సర్టిఫికెట్లు అమ్మే దుకాణాలుగా విద్యాసంస్థలు!

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత విద్యాసంవత్సరం ముగిసి ఫలితాలు రాగానే ఇళ్లల్లో పండగ వాతావరణం కనిపిస్తుంది. పదికి పది మార్కులు వచ్చాయని, చదువులో అత్యుత్తమ స్థాయి సాధించామని సంబరపడటం, విద్యాసంస్థలు కూడా వందల కోట్లు ఖర్చు చేసి తమ ర్యాంకులు, ఉద్యోగ అవకాశాలపై ప్రకటనలు గుప్పించడం మనకు అలవాటుగా మారింది. కానీ, ఈ రంగుల ప్రపంచం వెనుక ఒక పెద్ద నిశ్శబ్ద ఆందోళన దాగి ఉంది. చేతిలో బంగారు పతకాలు, మెరిసిపోయే పట్టాలు ఉన్నా.. జీవనోపాధి వేటలోకి అడుగుపెట్టేసరికి లక్షలాది మంది యువతీ యువకులు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు. ముఖాముఖి పరీక్షల ముందుకు వెళ్ళినప్పుడు ఎదు-రవుతున్న తిరస్కరణలు వారి ఆత్మవిశ్వాసాన్ని ముక్కలు చేస్తున్నాయి. పరిశ్రమలు తమకు కావలసిన అర్హతలు విద్యార్థుల కాగితాల్లో ఉన్నాయి తప్ప, చేతుల్లో లేవని నిర్మొహమాటంగా చెప్తుంటే.. నాలుగేళ్లు రాత్రింబవళ్లు పుస్తకాలు చదివి, లక్షల రుసుములు కట్టింది ఇందుకేనా అని యువత ఆవేదన చెందుతోంది. ఇది కేవలం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబ సమస్య కాదు.. యావత్ సమాజ ప్రగతిని వెనక్కి నెడుతున్న నైపుణ్యాల లోపం అనే ఒక పెద్ద ఉపద్రవం.

**ఆధునిక కాలం.. దశాబ్దాల నాటి పాత చదువులు**

ప్రస్తుతం ప్రపంచం సరికొత్త సాంకేతిక విప్లవం వైపు శరవేగంగా దూసుకుపోతోంది. ఇది కృత్రిమ మేధస్సు, దత్తాంశ శాస్త్రం, కంప్యూటర్ ఆధారిత సరికొత్త సాంకేతికతలతో నడుస్తోంది. నూతన సాంకేతిక సాధనాలు వచ్చిన తర్వాత పరిశ్రమల్లో పనులు చేసే విధానం, సాఫ్ట్‌వేర్ తయారీ స్వరూపమే మారిపోయింది. ఒకప్పుడు వంద మంది చేసే పనిని ఇప్పుడు ఒకే ఒక్కడు నూతన సాధనాల సహాయంతో గంటల్లో పూర్తి చేయగలుగుతున్నాడు. కానీ, మన విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యా విధానాన్ని పరిశీలిస్తే పరిస్థితి అత్యంత దయనీయంగా, కాలదోషం పట్టినట్లుగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత ప్రతి ఆరు నెలలకోసారి మారుతుంటే, మన కాలేజీల్లో మాత్రం పదేళ్ల క్రితం రూపొందించిన పాఠాలను, కాలం చెల్లిన పద్ధతులను బోధిస్తున్నారు.

**బట్టీ పద్ధతి.. ప్రయోగశాలల నకళ్ళ ప్రహసనం**

పరీక్షల్లో కేవలం మార్కులు సాధించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థ తయారైంది. పరీక్షలకు రెండు రోజుల ముందు ముఖ్యమైన ప్రశ్నలు బట్టీ పట్టి, పేజీలు నింపేసి, ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం అలవాటుగా మారింది. దీనివల్ల విద్యార్థికి సమస్యను విశ్లేషించే శక్తి కానీ, ఒక కొత్త సమస్య వస్తే దానికి సొంతంగా పరిష్కారం కనుగొనే ఆలోచనా నైపుణ్యాలు కానీ అలవడటం లేదు. ప్రయోగశాలలు కేవలం నకలు పుస్తకాలు రాయడానికే పరిమితమయ్యాయి. చదువు చివరి సంవత్సరంలో చేయాల్సిన ఆఖరి ప్రాజెక్టులను విద్యార్థులు సొంతంగా చేయడం లేదు. బయట మార్కెట్లలో డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి, కాలేజీల్లో సమర్పిస్తున్నారు. దీనివల్ల విద్యార్థి చదువు పూర్తి చేసి బయటకు వచ్చేసరికి ఒక చిన్న అప్లికేషన్ కూడా సొంతంగా రాయలేని స్థితిలో ఉంటున్నాడు. పరిశ్రమలు ఆశించే ఆచరణాత్మక విజ్ఞానం ఒక వైపు ఉంటే.. కాలేజీలు ఇచ్చే కాగితపు పట్టాలు మరో వైపు ఉంటున్నాయి. ఈ రెండింటి మధ్య ఉన్న అగాధమే నేటి నిరుద్యోగ రేటు పెరుగుదలకు ప్రధాన కారణం.

**నిరుద్యోగ కోరల్లో నవతరం.. యువతపై మానసిక ఒత్తిడి**

చదువు పూర్తయిన వెంటనే యువతపై ఒక రకమైన అదృశ్య ఒత్తిడి ప్రారంభమవుతుంది. సమాజం, బంధువులు, తల్లిదండ్రుల నుంచి వచ్చే సూటిపోటి మాటలు యువత మనసులను గాయపరుస్తున్నాయి. వరుసగా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకు గురికాగానే, విద్యార్థి లోకంలో 'నేను దేనికీ పనికిరాను' అనే తీవ్రమైన న్యూనతాభావం ఏర్పడుతోంది. నిన్నటివరకు తరగతిలో అందరికంటే ముందున్న విద్యార్థి కూడా ఉద్యోగ వేటలో ఓడిపోగానే కుంగిపోతున్నాడు. మధ్యతరగతి, పేద కుటుంబాల్లో పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు అప్పులు చేసి ఉంటారు. చదువు అయిపోగానే ఈ అప్పులు తీర్చాలనే భారం, మరోవైపు చేతిలో రూపాయి ఆదాయం లేని అభద్రతాభావం యువతను మానసిక ఆందోళనకు గురిచేస్తోంది. ఉపాధి దొరక్కపోవడంతో కొందరు యువకులు తప్పుడు మార్గాల్లో పడుతున్నారు. మోసపూరిత యాప్‌ల బారిన పడటం, పందాలకు అలవాటు పడటం లేదా తాత్కాలిక ఉపశమనం కోసం చెడు వ్యసనాల బారిన పడటం చూస్తున్నాం. దేశానికి సంపదగా మారాల్సిన యువశక్తి.. సరైన మార్గదర్శకత్వం, నైపుణ్యం లేక నిరాశ నిస్పృహల్లో కూరుకుపోతోంది.

**మార్కుల కంటే నైపుణ్యాలకే పీఠం**

ఒకప్పుడు కేవలం మార్కుల పట్టికలో ఉన్న శాతాన్ని చూసి ఉద్యోగాలు ఇచ్చే రోజులు ఉండేవి. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారింది. అభ్యర్థి ఏ కాలేజీలో చదివాడనే దానికంటే.. అతని దగ్గర ఏ నైపుణ్యాలు ఉన్నాయనే దానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రతి అభ్యర్థిలో సాంకేతిక నైపుణ్యాలు, మాట్లాడే నైపుణ్యాలు, తోటివారితో కలిసి పనిచేసే గుణం, ఒత్తిడిని తట్టుకునే మానసిక శక్తి వంటి సామర్థ్యాలను సంస్థలు శోధిస్తున్నాయి. చాలామంది తెలుగు విద్యార్థుల్లో విషయం ఉన్నా.. దాన్ని సరిగ్గా వ్యక్తపరచలేకపోతున్నారు. చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్ నేడు అత్యవసరం. పని ఒత్తిడిని తట్టుకుని నిలబడటం, కార్యాలయంలో ఏదైనా సమస్య వస్తే కంగారు పడకుండా ఆలోచించి సొంత నిర్ణయాలు తీసుకోగలగడం ఇప్పుడు ముఖ్యం.

**యుద్ధప్రాతిపదికన జరగాల్సిన విద్యా వ్యవస్థ సంస్కరణలు**

ఈ గంభీరమైన పరిస్థితిని మార్చాలంటే విద్యా వ్యవస్థను పైపైన మెరుగుపరిస్తే సరిపోదు.. సమూలమైన మార్పులు రావాలి. ఇందుకు ప్రభుత్వం, పరిశ్రమలు, మరియు విద్యార్థులు మూడు వైపుల నుండి ప్రయత్నం జరగాలి. ఏళ్ల తరబడి ఒకే పాఠ్యప్రణాళికను ఉంచే పద్ధతికి స్వస్తి పలకాలి. ప్రతి రెండేళ్లకు ఒకసారి రంగాల నిపుణులతో సమావేశమై మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాఠాలను మార్చాలి. ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థలను కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలలకు విస్తరించాలి. ఉచితంగా శిక్షణా కోర్సులు అందించాలి. చదువు మధ్యలోనే ప్రతి విద్యార్థి కనీసం 3 నుండి 6 నెలల పాటు ఏదైనా ఒక సంస్థలో ఆచరణాత్మక శిక్షణ పొందడం తప్పనిసరి చేయాలి. దానికి మార్కుల్లో వెయిటేజీ ఇవ్వాలి. కాలేజీలు కూడా మార్కుల ప్రకటనలను రాసుకోవడం మానేసి, విద్యార్థులు చేసే కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేలా ప్రయోగాత్మక విద్యా విధానాన్ని తీసుకురావాలి.

**విద్యార్థులు మేల్కోవాలి.. స్వీయ నైపుణ్యాభివృద్ధి వైపు అడుగులు**

విద్యార్థులు కూడా కాలేజీలు పాఠాలు మార్చేవరకు వేచి చూడకూడదు. నేడు అంతర్జాల యుగంలో ప్రపంచంలోని అత్యుత్తమ కోర్సులు చేతివేళ్ల కింద ఉన్నాయి. ఆన్‌లైన్ వేదికలను ఉపయోగించుకుని తమకు తాముగా నైపుణ్యాలు పెంచుకోవాలి. ప్రపంచంలో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలి. చదువుల పట్టా అనేది కేవలం ఒక కార్యాలయం లోపలికి ప్రవేశించడానికి లభించే ప్రవేశ పత్రం మాత్రమే. కానీ లోపలికి వెళ్ళిన తర్వాత ఉద్యోగం సాధించాలన్నా, వచ్చిన ఉద్యోగంలో పైపైకి ఎదగాలన్నా మన దగ్గర ఉండాల్సింది కేవలం నైపుణ్యం అనే పదునైన ఆయుధం మాత్రమే. పుస్తకాల్లో ఉన్న జ్ఞానం మనిషికి మంచి ప్రవర్తనను ఇవ్వచ్చు.. కానీ చేతిలో ఉన్న నైపుణ్యం మాత్రమే ఆ మనిషికి, అతని కుటుంబానికి ఆర్థిక భరోసానిస్తుంది. ఈ పరమసత్యాన్ని ఇటు విద్యావ్యవస్థ, అటు తల్లిదండ్రులు, ముఖ్యంగా విద్యార్థి లోకం ఎంత త్వరగా గుర్తిస్తే.. దేశ యువశక్తి అంత త్వరగా ప్రగతి పథంలో దూసుకుపోతుంది. అప్పుడే 'పట్టాలు ఉన్నాయి కానీ ఉద్యోగాలు లేవు' అనే నినాదం మారి, 'నైపుణ్యం ఉంది కాబట్టి అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి' అనే నూతన శకం ఆరంభమవుతుంది.

**- కండె రమేష్ పీపుల్స్ డైరీ దినపత్రిక కరెస్పాండెంట్**

## కోటంచ ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

- **ఆలయ అభివృద్ధి పనులకు 51 కోట్లు విడుదల..**
- **సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**రేగొండ జూలై 04 పీపుల్స్ డైరీ :** రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధి పనులపై శనివారంతెలంగాణ దేవాదాయ ధర్మదాయ స్థపతి వల్లి నాయగంతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ఆలయం చుట్టూ నాలుగు రాజ గోపురాలు గోశాల కోనేరు అదేవిధంగా భక్తుల సహాయ అర్థం మంచినీటి సౌకర్యం నిర్మించుట కొరకు ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఆలయాల అభివృద్ధి జరుగుతుందని అందులో భాగంగానే కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని ఆలయ అభివృద్ధి కొరకు 51 కోట్ల రూపాయలు నిధులను తీసుకురావడం జరిగిందని అట్టి నిధులతో ఆలయంలో మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించి పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధికి పనుల కొరకు నిధులను మంజూరు చేయడం సంతోషంగా ఉందని ప్రజలు గుర్తించాలని అన్నారు ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దేవాదాయ ధర్మదాయ స్థపతి వల్లి నాయగం, నాయినేని సంపత్ రావు, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ కె. దుర్గ ప్రసాద్ , డి ఈ ఈ రమేష్ బాబు, ఏ ఈ లు మరియు =ఉదీ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ రమేష్ బాబు , డి ఈ యం డి గౌస్, ఏ ఈ నవీన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చావటి మొగిలి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..

## నాయిని చెరువు కట్టపై నీటి నిల్వ తొలగింపు

**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామికి కౌన్సిలర్ విష్ణువర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు**



**జమ్మికుంట, జూలై 04: పీపుల్స్ డైరీ :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు కట్టపై ఇటీవల ఎల్ఈడీ లైట్లు, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో పాటు కట్ట మరమ్మతులలో భాగంగా బతుకమ్మ ఘాట్ నిర్మాణం, చెరువు చుట్టూ వెంచర్ మాదిరిగా మొరము పోసి లెవెలింగ్ పనులు చేపట్టడం జరిగింది. ఈ అభివృద్ధి పనులతో నాయిని చెరువు కట్ట ప్రాంతం ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారింది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్టపై నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా మోతుకులగూడెం, మాచనపల్లి గ్రామాల ప్రజలు ఈ కట్టపైనే రాకపోకలు సాగిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్రీడా ప్రాంగణాన్ని వినియోగించే యువతకు కూడా సమస్యలు తలెత్తాయి. ఈ విషయాన్ని గుర్తించిన 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ వెంటనే మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి కి ఫోన్ ద్వారా సమాచారం అందించి, నీటి నిల్వను తొలగించేందుకు జేసీబీ పంపించాలని కోరారు. కౌన్సిలర్ విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించి జేసీబీని పంపించారు. జేసీబీ సహాయంతో చెరువు కట్టపై నిల్వ ఉన్న నీటిని తొలగించి ప్రజల రాకపోకలకు మార్గాన్ని సుగమం చేశారు. దీంతో మోతుకులగూడెం, మాచనపల్లి గ్రామాల ప్రజలు, క్రీడాకారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈఎఫ్ ఫారాల పంపిణీ



**సైదాపూర్ జులై 4 ( పీపుల్స్ డైరీ ) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సైదాపూర్ మండలం సోమరం గ్రామంలో ఈఎఫ్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలపై గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి ఎల్ ఏ పద్మ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గ్రామ ఎస్ ఐ ఆర్ సూపర్వైజర్ వినోద్ కుమార్ అలాగే గ్రామ-స్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన కోరారు.



## హౌస్ అరెస్ట్ చేయడం దురదృష్టకరం

**- ఎర్రబెల్లి ప్రదీప్‌రావు**

**మట్టెవాడ, జూలై 04 (పీపుల్స్ డైరీ):** ఓరుగల్లు నగర ఆరాధ్య దైవం భద్రకాళి అమ్మవారి దేవాలయంలో జరిగిన అపవిత్ర ఘటన పట్ల నాకు తీవ్ర ఆవేదన కలిగింది. రాజకీయ స్వార్థం కోసం కాంగ్రెస్ నాయకుడు ఇనిగాల వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ఆలయ నియమాలను ఉల్లంఘిస్తూ తడి బట్టలతో దేవాలయంలో ప్రవేశించడం అత్యంత హేయమైన చర్య. ఈ ఘటనతో భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆలయ పవిత్రతను కాపాడాలని, భక్తుల విశ్వాసాన్ని గౌరవించాలని భావించి శనివారం ఉదయం 9 గంటలకు భద్రకాళి దేవాలయం వద్ద పసుపు నీటితో శుద్ధి కార్యక్రమం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నిర్ణయించింది. అయితే ఈ శాంతియుత కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు ఉంది. అలాంటి హక్కును అణచివేయడానికి పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించడం బాధాకరం. మేము చేపట్టబోయే కార్యక్ర మం పూర్తిగా శాంతియుతమైనదే అయినప్పటికీ, ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం సమంజసం కాదు. భక్తుల భావాలను కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించను. ఆలయ పవిత్రత కోసం నా పోరాటం కొనసా గుతూనే ఉంటుంది. వెంటనే హౌస్ అరెస్ట్ ఎత్తివేసి, ప్రజా స్వామ్య హక్కులను గౌరవించాలని ఎర్రబెల్లి ప్రభుత్వాన్ని కోరారు.

# రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్న ప్రభుత్వాలు

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి బాలరాజు**



**మట్టెవాడ, జూలై 04 (పీపుల్స్ డైరీ):** రైతును రాజును చేస్తామన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి అన్నం పెట్టే రైతుల భూములను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ కమిటీ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అన్నారు. శనివారం నగరంలోని ఖిలా వరంగల్ పడమర కోట తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 80వ సంస్మరణ కార్యక్రమాన్ని జరిపారు. ముందుగా దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా పేద ప్రజలు లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకొని అనుభవించారని ఆయన అన్నారు. 1947లో స్వాతంత్రం వచ్చిందని చెప్పి ప్రభుత్వాలని ఏర్పాటు చేసినటువంటి రాజకీయ పార్టీలు నేటికీ పేద ప్రజలకు భూములు పంచడంలో వైఫల్యం చెందాయని భూసం స్కరణల చట్టాన్ని బుట్టదాఖలు చేశాయని ఆయ న అన్నారు. విప్లవకా రుల నాయకత్వంలో ఎక్సలబరీ శ్రీకాకుళం గోదావరి లోయ దండ కారణ్య ప్రాంతంలో ప్రజలు స్వాధీనం చేసుకొని అనుభవించారని జీర్ణించుకోలేని జాతీయ ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు ఉద్యమాల అణచివేతకే పూనుకున్నాయన్నారు. రాష్ట్రంలో రైతుల భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మసిటి పేరిట కార్పొరేట్ సంస్థలకు అప్పజప్ప చూస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో రైతుల భూమి లాక్కునే దుష్ట ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అంబానీ అదానీల వ్యాపార లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్మించే గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారుల వల్ల వందల ఎకరాలు రైతులు నష్టపోతున్నా రని వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చి న ఆర్డర్లను ప్రక్కన పెట్టి రైతులపై అక్రమ నిర్బంధం ప్రయోగిస్తున్నారన్నారు. పేద రైతాంగానికి భూమి దక్కేం తవరకు పోరాటాలు ఉంటాయని నాటి రైతాంగ పోరాటాల స్ఫూర్తితో ఉద్యమాలు తప్పక వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌టి యు జిల్లా అధ్యక్షులు బైరబోయిన ఐలయ్య, అరుణోదయ నాయకులు నలిగంటి విజయ పాల్, ఐఎఫ్.టియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర జయబాబు, బన్న నర్సింగం, పివైఎల్ జిల్లా అధ్యక్షులు రంజిత్, పిడిఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, హరిబాబు, బండి వెంకటేశ్వర్లు, రాజు, ఏలియా, మన్నే కరుణాకర్, ఇనుముల కృష్ణ, ఎండి. అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



**శాయంపేట, జూలై 4 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) 30వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 6,85,500/- రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. నిమ్స్ ఆసుపత్రిలో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద రోగులకు ఆసుపత్రి నుంచి ఎస్టిమేషన్ కాపీ సమర్పించినట్లయితే ప్రభుత్వం తరఫున ఎల్‌ఓసీ మంజూరు చేసి చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందిస్తోందని చెప్పారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య,వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండలానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డీఓ కృష్ణవేణి**

**ములుగు ప్రతినిధి, జూలై 4(పీపుల్స్ డైరీ) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సంబంధిత బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి మండల కేంద్రంలోని గౌస్‌పల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలను బూత్ స్థాయి అధికారుల ద్వారా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలీకరణను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి ఫారంలో నమోదు చేసే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితత్వంతో బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వైద్య సేవలు అందించాలి

**మండల ప్రత్యేక అధికారి శ్రీ కృష్ణ ప్రసాద్**

**గోవిందరావుపేట, జూలై 4(పీపుల్స్ డైరీ) :** వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణ ప్రసాద్ అన్నారు, శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఏర్పాటుచేసినసన్నాహక సమావేశంలో ప్రత్యేక అధికారి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో రాబోవు వరదల నివారణ చర్యలపై తీసుకునే జాగ్రత్తలు తీసుకోవాలని, మండలంలో ఎక్కడ కూడా వరదలు సంభవించినప్పు డు ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, ముందుగానే వరదలు వచ్చే ప్రాంతాన్ని పసిగట్టి ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని అన్నారు. వరదల సమయంలో అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల ద్వారా సలహాలు సూచనలు తీసుకోని వారి సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. వరదలు సంభవించినప్పుడు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు సమన్వయంతో ప్రమాదాన్ని పసిగట్టి అధిగమించాలన్నారు, ఏ ఒక్కరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు, వరదల సమయంలో అధికారులు పగలు రాత్రి అనకుండా విధులు నిర్వహించాలన్నారు. మన పనితీరుకు గోవిందరావుపేట మండలం ఆదర్శంగా నిలవాలని సూచించారు, సన్నాహక సమావేశంలో స్థానిక తహసిల్దార్ సృజన్ కుమార్ , గోవిందరావుపేట వైద్యాధికారి రాము, మండల వ్యవసాయ అధికారి కాగిత జితేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల నివారణ కోసం మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శ్రీకృష్ణ ప్రసాద్



## అడ్మిషన్ల పెంపుకై కృషి చేయాలి!

**డీఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్**

**మట్టెవాడ, జూలై 04 (పీపుల్స్ డైరీ):** ఇంటర్ అడ్మిషన్ల పెంపుకు కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కృషి చేయాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ ఆదేశించారు. శనివారం ఇంటర్ విద్యా కార్యాలయం నుండి అడ్మిషన్ల పెంపు, మారిన సిలబస్ తదితర అంశాలపై కళాశాలలకు కీలక సూచనలు చేశారు. ఇంటర్ కమిషనర్ ఆదేశాల మేరకు గత సంవత్సరం కన్నా మెరుగైన అడ్మిషన్ల లక్ష్యాలను చేరుకోవడానికి రోజువారీ అడ్మిషన్ల పెంపుపై దృష్టి సారించాలని అన్నారు. పాలిటెక్నిక్, వెల్ఫేర్ కళాశాలల అడ్మిషన్ల ప్రక్రియ ముగిసినందున ఇంటర్మీడియేట్ లో జాయిన్ కాని విద్యార్థుల ఇంటి వద్దనే ఆన్ లైన్ లో అడ్మిషన్ నమోదు చేయాలని, కళాశాలలో సంబంధిత పత్రాలు సమర్పించగానే యూబిడైస్ తదితర వెబ్ సైట్లలో విద్యార్థి వివరాలు పొందుపర్చాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్ధారిత లక్ష్యం 1311కు గాను శనివారం నాటికి 904 మంది విద్యార్థులు చేరి ఉన్నారని. మరో రెండు వారాల్లో 400 అడ్మిషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సత్కారం

**జూలై 10 లోపు వివరాలు అందజేయాలి: బట్టు సాంబయ్య, పరికిరత్నం మాదిగ పిలుపు**



**నల్లబెల్లి, జూలై 4 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 9వ తరగతి లో ప్రథమ, ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలతో ఘనంగా సత్కరించనున్నట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత పరికిరత్నం మాదిగ ఒక ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు గురుకుల పాఠశాలల ప్రత్యేక అధికారులు (రాజూవషెఋశ్రీ రాటటఅషెవతీం) స్పందించి, తమ పాఠశాలల్లో 9వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థుల పూర్తి వివరాలను జూలై 10వ తారీఖు లోపు నిర్వాహకులకు అందజేసి పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సత్కార కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, విద్యాభిమానులు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం నిర్వహించే ఖచ్చితమైన తేదీని రెండు రోజుల ముందుగా పత్రికా ముఖంగా ప్రకటిస్తామని వారు తెలిపారు.

# గుమాస్తాలకు వృత్తి పన్ను తక్షణమే ఉపసంహరించుకోవాలి!

**ఏఐసిటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి**




**మట్టెవాడ, జూలై 04 (పీపుల్స్ డైరీ) :** అన్ లిమిటెడ్ షాపులలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృత్తి పన్నులు ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐసిటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని సంతోషిమాత గుడి దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్ షాప్ గుమాస్తాల సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కెర రామస్వామి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ లిమిటెడ్ షాపులలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు రూ. 15వేల జీతం ఉన్నవారికి రూ. 150, రూ. 20వేలు ఉన్నవారికి రూ. 200 వృత్తి పన్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా యాజమాన్యం ప్రతి నెల కార్మికుని జీతంలో కట్ చేసుకున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే గుమాస్తా కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక దుర్భరమైన జీవితాలు గడుపుతూ ఉంటే మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా వృత్తి పన్ను కట్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. వృత్తి పన్ను యజమాని భరించుకోవాలని లేదా వేతనాలన్న పెంచాలని ప్రభుత్వం అన్న ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కార్మికులకు నెరవేర్చకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోను పెంచడంలో విఫలమయ్యారన్నా రు. ఇప్పటికైనా కాసం పుల్లయ్య, చందన బ్రదర్స్, సౌత్ ఇండియా మాల్స్ యాజమానులు కార్మికుల బాధలను అర్థం చేసుకొని వృత్తి పన్ను యజమానులే కట్ చేయాలని లేదా వేతనాలను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈఎస్.ఐ, పిఎఫ్, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు, పని భద్రత, 8 గంటల పని దినాలను అమలు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, బాబురావు, రాజు, రఫీ, ప్రసాద్, అఖిల్, కిరణ్, రమేష్, విజయ, సత్యం, రామకృష్ణ, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, రబియా, గౌసియా, దేవి, ఉమాదేవి, నసీమా, స్వాతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 10న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్

**- వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన వామపక్ష విద్యార్థి సంఘాలు**



**మట్టెవాడ, జూలై 04 (పీపుల్స్ డైరీ):** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ వరంగల్ జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విద్యాసంస్థల బంద్ కు సంబంధించిన "వాల్ పోస్టర్స్" జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, పి.డి.ఎస్.యు.జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్,ఎం.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు తాజ్, ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ,ఎస్.ఎఫ్.ఐ.జిల్లా కార్యదర్శి పైసా గణేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 10న నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# జిల్లాలో చురుగ్గా కదులుతున్న 'సర్'



**ఖమ్మం, జూలై 4 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం ఈ ప్రక్రియలో చేస్తారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందన్నారు. అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 1460 మంది బూత్ లెవల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు 11.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. స్వీకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు కలెక్టర్

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి**

**సమాంతరంగా డిజిటలైజేషన్ ప్రక్రియ**

**మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాలు**

అన్నారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని తెలిపారు. ఓటర్లకు సహకరించడానికి మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అన్నారు. సహాయక కేంద్రాల బాధ్యులు ప్రజల సందేహాలు తీర్చడంతోపాటు, ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తారని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు అన్నారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## ఎస్సీ సెల్ అధ్యక్షుడికి సన్మానం

**నూగురు వెంకటాపురం, జూలై 4(పీపుల్స్ డైరీ) :** నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వెంకటాపురం మండల అధ్యక్షుడు చిట్యాల సాగర్‌కు అతిథి గృహ ఆవరణలో ఎమ్మార్పీఎస్ వెంకటాపురం మండల అధ్యక్షుడు యాసం రమేష్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మండలంలోని మాదిగలను గుర్తించి పదవులు ఇచ్చిన మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రాంబాబు, మాజీ ఎంపీటీసీ చిట్యాల అరుణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాసం మహేష్, చెన్నం నరసింహారావు, చిట్యాల రవీందర్, సమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

## ద్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి



**ఖమ్మం, జూలై 4 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసిన 70 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులలోని వాహనదారులకు న్యాయమూర్తి బి.నాగలక్ష్మి విచారించి జరిమానా విధించారు. ఈ కేసుల్లో ప్రతి ఒక్క వాహనదారుడికి 10 వేల చొప్పున మొత్తం 7లక్షల రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, సురక్షితమైన రహదారి ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## టేకులపల్లి ఎస్సైకి నంగారా భేరి ప్రతినిధుల సన్మానం

**శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి**

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 4 (పీపుల్స్ డైరీ) :** టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.తిరుపతిని నంగారా భేరి ఎల్‌హెచ్‌పీఎస్ (లంబాడి హక్కుల పోరాట సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ప్రజలు--పోలీసుల మధ్య సమన్వయం, పరస్పర విశ్వాసం మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంగారా భేరి ఎల్‌హెచ్‌పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్యా లాలు నాయక్, టేకులపల్లి మండల



అధ్యక్షుడు మూడ్ హుస్సేన్ నాయక్‌తో పాటు సమితి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## దళిత కాలనీల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

**జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



**చిట్యాల, జులై 4(పీపుల్స్ డైరీ) :** జిల్లాలో దళిత కాలనీలలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి దళిత కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని ఎంఆర్పిఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ దళిత కాలనీలా అభివృద్ధిపై అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వం చెబుతున్న అమలులో మాత్రం నిజం కావడం లేదన్నారు. దళిత కాల నీలలో తాగునీరు సిసి రోడ్లు సైడ్ కాలువలు విద్యుత్ తదితర అనేక సమస్యలు ఉన్నాయని వీటన్నింటిపై ప్రభుత్వం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ తీసుకుని గ్రామపంచాయతీ సమావేశాలు నిర్వహించి చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు అధికారులు కంకణ బదులు కావాలని సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శాస్త్రీయత లోపించిన మోడల్ మార్కెట్ నిర్మాణం..

## గిరాకీ లేక సాయంత్రానికి కూరగాయలు పారబోస్తున్న వ్యాపారులు





**వెలవెలబోతున్న కూరగాయల మార్కెట్**

**కొంతమందికి లాభం మరికొందరికి తీవ్ర నష్టం**

**పాత మార్కెట్‌లోనే వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్**

**మార్కెట్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, పోలీసులు**

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 4 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు పట్టణంలో నూతనంగా నిర్మించిన మోడల్ కూరగాయల మార్కెట్ ప్రారంభమైన 11 రోజులకే వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ నిర్మాణంలో శాస్త్రీయత లోపించడంతో రోడ్డు పక్కన ఉన్న దుకాణాల వద్ద కొనుగోలుదారులు ఎక్కువగా ఉండగా, లోపల ఉన్న షాపులకు గిరాకీ లేక వ్యాపారులు నష్టాలను చవిచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు కూరగాయలు అమ్ముడుపోకపోవడంతో వాటిని పారబోసే పరిస్థితి ఏర్పడిందని పలువురు వ్యాపారులు తెలిపారు. దీంతో పాత కూరగాయల మార్కెట్‌లోనే వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని వారు



మున్సిపల్ కమిషనర్, పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని కమిషనర్, పోలీసులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూరగాయల వ్యాపారులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి పాత మార్కెట్‌లోనే వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలాటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వ్యాపారులు సజావుగా వ్యాపారం చేసుకుంటున్న పాత మార్కెట్‌ను వదిలి కొత్త మార్కెట్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని పాత మార్కెట్‌లోనే కూరగాయలు విక్రయించుకునే అవకాశం కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, వ్యాపారులు ఖాదర్, సన్ రాజేష, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గణపురంలో కారు బీభత్సం..!

**అదుపుతప్పి కారు బోల్తా - డ్రైవర్‌కు గాయాలు**

**గణపురం, జూలై 4 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని పరకాల--ములుగు ప్రధాన రహదారిపై శనివారం ఒకరు బీభత్సం సృష్టించింది. యూనియన్ బ్యాంక్ సమీపంలో మితిమీరిన వేగంతో వెళ్తున్న ఓ కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను బలంగా ఢీకొట్టింది. ఆ తర్వాత వేగం తగ్గకపోవడంతో సమీపంలోని ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న స్కూటీని ఢీకొట్టి రోడ్డుపై పల్టీలు కొడుతూ బోల్తా పడింది. ప్రమాదం తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమవగా, స్కూటీ కూడా నుజ్జునుజ్జైంది. ప్రమాద సమయంలో కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు వెంటనే తెరుచుకోవడంతో డ్రైవర్ పెండ్యాల వెంకటేష్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అయితే ఆయనకు గాయాలు కావడంతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ అశోక్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన కారును తొలగించి ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. మితి మీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతుబంధు నిధుల విడుదల - మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**గోవిందరావుపేట జులై 4 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల సందర్భంగా శనివారంమండల కేంద్రంలోని జాతీయ రహదారి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాన సరి సీత క్క చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఖరీఫ్ సీజన్‌కు గాను రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.6వేలచొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా పెట్టుబడి సాయాన్ని జమ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, స్థానిక మంత్రి దనసరి సీతక్క పలువురు మంత్రులకు వెంకటకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని రైతు భరోసా పథకాన్ని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు.



మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పాలడుగు వెంకట కృష్ణ




## అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో అక్షరాభ్యాసం

**పిడబ్ల్యూ ప్రేమలత**

**గోవిందరావుపేట, జులై 4 (పీపుల్స్ డైరీ) :** అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటలతో అక్షరాస్యులను చేయడం జరుగుతుందని డి డబ్ల్యు ఓ ప్రేమలత అన్నారు, మంగళవారం తాడ్వాయి ప్రాజెక్టు ప సర సెక్టార్ గిరిజన కాలనీ అంగన్వాడి కేంద్రంలో ప్రథమ్‌ఆధ్వర్యంలో శనివారం పాఠశాల సంసిద్ధత మేళా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడబ్ల్యు ఓ ప్రేమలత హాజరై మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలు కూడా పనిచేస్తున్నాయని తెలిపారు, విద్యార్థులకు ఆటలు- పాటల విద్యాబోధనలో బోధిస్తున్నామని తెలిపారు, గర్భవతులకు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారమైన బాలామృతం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ ఇస్తున్న బండారి అనిల్ నిర్వహించారు, పిల్లల ఆటలు,పాటలు,కథలు, మాట్లాడడం, పూర్వ గణిత భావనలు ప్రదర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు, భాష, మేధస్సు, సామాజిక అభివృద్ధి, సృజనాత్మక గురించి వివరించి పిల్లలకు వివరించారు, పిల్లలకు పాలు రకాల బుక్స్ బి డబ్ల్యు ఓ ప్రేమలత, సూపర్వైజర్ శారద చేతుల మీదుగా అందజేశారు, ఉచిత పాఠశాల వస్తువుల ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో సఖి సి ఎ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు పోతరాజు, మంజుల, నరసింగరావు, అంగన్వాడీ టీచర్లు, పద్మావతి, భాగ్యమ్మ, పద్మారాణి, అంగన్వాడి ఆయాలు రాధిక, కల్పన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

